# మంత్రి కొట్టించిన టోకరా

సి. బి. జగన్నాధరావు

చాలాకాలం క్రిందట ఒకవూళ్ళో ఒకరాజు ఉండేవాడు. అతనికి ఒకమంత్రి వుండేవాడు. వాళ్ళిద్దరూ చాలా స్నేహముగా వుండేవారు. రాజుకి ఒక కొడుకు మంత్రికి ఒక కొడుకూ వుండేవారు. వీరిద్దరూ యించుమించు ఒకే వయస్సువారు. ఒకేగురువుదగ్గర విద్యాభ్యాసం చేసేవారు. రాజుకొడుకు చాలా తెలివైనవాడు. అయితే మంత్రి కొడుకు అంతకంటె తెలివైనవాడు. రాజుకొడుక్కి సుగుణాలు చాలా వున్నవి. కాని ఒక్క దుర్గుణం మాత్రం వుంది. అదేమిటంటే ఈర్ష్య: ముఖ్యంగా తనకంటె యితరు లెవరయినా ఎక్కువ తెలివితేటలుగలవారంటే అసలు సహించలేడు.

కొన్నిసంవత్సరాలకి ముసలి రాజూ, ముసలి మంత్రీ చచ్చిపోయారు. రాకుమారుడు రాజూ, మంత్రికుమారుడు మంత్రీ అయ్యారు. కొంతకాలంవరకూ బాగానే గడిచింది. కాని రాను రాను క్రొత్త మంత్రి తెలివితేటల ఖ్యాతి రాజ్యమంతా ప్రాకేటప్పటికి రాజు ఉండపట్టలేకపోయాడు. అతనిని ఎలాగయినా దేశములోంచి వెడలగొట్టెయ్యాలని నిశ్చయించుకున్నాడు. ఒకరాత్రి నిద్ర మానుకుని బాగా ఆలోచించి ఒక పన్నాగము పన్నేడు.

మరునాడు మంత్రిని పిలిపించి యిలా అన్నాడు. "మన తండ్రులిద్దరూ ఎంతో అన్యోన్యంగా వుండేవారు. పైగా మన మిద్దరము బాల్య స్నేహితులము. ఇదీ కాక ప్రజలందరూ నీవే నాకన్న ఎక్కువ తెలివైనవాడవంటున్నారు. ఇలాంటప్పుడు ఈ రాజ్యంఅంతా నేనొక్కడనే ఏలడం ఏమీ బాగా లేదు. అందుచేత నీకు సగం భాగం యీయ దలచుకున్నాను. కాని ఏ పరీక్షా లేకుండా నీకు అర్ధరాజ్యము ఇచ్చేస్తే ప్రజలేమయినా అనుకుంటారని మాత్రం భయంగా వుంది. కనుక ఒక చిన్న పరీక్ష పెడదాము. అదేమిటంటే సరిగా ఒక్కలాంటివి రెండు కాగితపు ముక్కలు తీసుకొని వాటిలో ఒకదాని మీద 'మంత్రికి సగము రాజ్యము యీయాలి' అని వ్రాస్తాను. రెండవ దానిమీద 'మంత్రి దేశము వదలి వెళ్లిపోవాలి' అని వ్రాస్తాను. ఈ రెండు చీటీలు సమముగా మడతపెట్టి, గిలకరించి నా దోసిలిలో పట్టుకుంటాను. అందులో నీకు నచ్చినది నీవు ఏరుకో. అప్పుడు ఆ చీటీలో ఎలాగుందో ఆ ప్రకారము చేద్దాము. అంటే దానిమీద 'మంత్రికి సగము రాజ్యము యీయాలి' అని వుంటె నేను వెంటనే నీకు నా రాజ్యములో సగము ఇచ్చివేస్తాను. అలాకాక దానిమీద 'మంత్రి దేశము వదలి వెళ్ళిపోవాలి' అని వుంటే నీవు వెంటనే యీ దేశము వదలి వెళ్ళిపోవాలి."

రాజు యిలాగున అంటోంటే అతనేదో కుట్ర పన్నుతున్నాడని మంత్రి గ్రహించాడు. కాని అతనిని టోకరా కొట్టించలేమా అన్న ధైర్యంతో ఆ పరీక్షకు తక్షణము వప్పుకొన్నాడు. ఈ సంగతి దేశమంతా చాటింపించారు. నాలుగు మూలలనించీ ప్రజలనేకమంది చూడడానికి వచ్చేరు. నిర్ణయించిన రోజున రాజు నిండుకొలువులో సమానముగా మడతపెట్టిన రెండు కాగితం చీటీలు గిలకరించి తన దోసిలిలో పట్టుకున్నాడు. నదురూ బెదురూ లేకుండా మంత్రి చేతికి వచ్చినది ఏరుకుని వెంటనే దానిని తన గుప్పిడిలో పెట్టుకున్నాడు. సభంతా ఇసుకవేస్తే రాలకుండా ప్రజలతో నిండివున్నా చాలా నిశ్శబ్దంగా వుంది.

తను చాలా తెలివైనవాడ ననుకున్న రాజు ఎలాగయినా మంత్రిని దేశంలోంచి పంపెయ్యాలన్న నిర్ణయముతో, లోపాయికారీగా నిజముగా ఏమిచేశాడంటే రెండుచీట్ల మీదాకూడా 'మంత్రి దేశము వదలి

# భిక్షుక శాసనం

పూర్వం స్వర్ణముఖి అనేరాజ్యాన్ని చంద్రపాలుడు అనేరాజు పరిపాలిస్తూ వుండేవాడు. అతని రాజ్యంలో అనేకమంది భిక్షుకులుండేవారు. తనరాజ్యంలో భిక్షుకులసలేలేకుండా చేయాలనే వుద్దేశ్యం కలిగింది చంద్రపాలునికి. ఖజానా నుండి ఏటా కొంతధనాన్ని భిక్షుకులకు పంచి పెట్టిస్తుండేవాడు. అందుచేతనయినా రాజ్యంలో భిచ్చమెత్తుకుతిరిగేవారు తగ్గి ప్రతిఒక్కడు ఏదో పని సంపాదించుకొని తమ పొట్టలు పోసుకుంటూ రాజు చేసిన మేలుకు సంతసిస్తారనుకొన్నాడు పిచ్చి చంద్రపాలుడు. "బూడిదలో పోసిన పన్నీరు" సామెతగా రాజ్యంలోవున్న ప్రజలందరు రాజు పంచిపెడుతున్న ద్రవ్యాన్ని ఆర్జించడం మొదలెట్టారు.

ఒకదినమున తన మంత్రియయిన చక్రధరుని పిలచి "చక్రధరా! సంవత్సరమునుండి నేను భిక్షుకులను మనరాజ్యంలో లేకుండా చేయు నిమిత్తమై ఖజానానుండి ద్రవ్యాన్ని ఖర్చుచేసే ఏర్పాటు చేశాను. ఈ సంవత్సరపు జనాభాలో ఎంతమంది భిక్షుకులకు పనిపాటలుదొరికాయో చూడాలని వుంది — అందుచేత రేపు మన రాజ్యంలో చాటింపు వేయించి వారంరోజులలో లెక్కలు తేల్చాలి" అంటూ శాసించాడు.

"నక్షత్రం"

ఆజ్ఞ శిరసా వహించి చక్రధరుడు చాటింపు వేయించాడు. తదుపరి రాజ్యంలోని లెక్కలు వ్రాయడానికిగాను పరివారంతో బయలు దేరాడు. ఇదివరలో వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్న రైతులు, మరి ఇతర కూలి ప్రజలు ఎంతోమంది రాజు పంచుతున్న ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నట్లుగా చూపెట్టబడ్డారు. ఈ విధంగా చక్రధరుడు తన పరివారాన్ని వెంట నిడుకొని రాజధాని చేరుకున్నాడు.

చక్రధరుని రాకకు పూర్వం చంద్రపాలుడు తన మనస్సులో "ఈ పాటికి నారాజ్యంలో భిక్షుకులు తగ్గిపోయి ప్రతి ఒక్కరికి పని దొరికి నేను చేసిన మేలుకు ఎంతో పొగుడుతారు," అనుకుంటూ ఎంతో సంతోషించసాగాడు. మంత్రిగారు రాజభవనానికి చేరుకుని లెక్కలన్నింటిని చూపగా చంద్రపాలుడు ఆశ్చర్యంతో "చక్రధరా! నేనొకటితలచిన దైవమొకటి తలచునుగదా! నారాజ్యంలో ఏ భిక్షుకుడైనా తిరగకుండా చేయాలనే వుద్దేశ్యంతో ఖజానా నుండి ఎంతో ఖర్చుపెట్టాను. మన రాజ్య ప్రజలు ఈ విధంగా దొరుకుతున్న ధనానికి ఆశపడి తమ వ్యవసాయ పనులు కూడ మానుకొని ఖజానా లూటీ చేశారు. ఈరోజునుండి భిక్షుకులు నాకంట పడితే వారికి మరణదండనే శిక్షగా విధిస్తున్నా-వారిని చూడకూడదం"టూ శశినంగా శాసించాడు— ★

---

వెళ్ళిపోవాలి' అని వ్రాసేడు. కనుక మంత్రి ఏచీటీతీసుకున్నా అతను దేశమువదలి వెళ్లుట తప్పదని రాజు ఉద్దేశ్యము. రాజు యిలా వ్రాసేడన్న సంగతి ఎవరికీ తెలియదు. కాని అతన్నికంటె తెలివితేటలు ఎక్కువున్న మంత్రి అతనిని టోకరా కొట్టించాడు.

రెండు కాగితాలమీదా కూడా తాను దేశం వదలి వెళ్ళిపోవాలని రాజు వ్రాసివుంటాడని మంత్రి ఊహించాడు. కనుక తనదగ్గరనున్న చీటీ గట్టిగా చేతితోపట్టుకుని ఇలా అన్నాడు. "రాజా! ఒక కాగితం ముక్కమీద నాకు సగమురాజ్యము ఇస్తానని, రెండవదానిమీద నేను దేశంవదలి వెళ్ళిపోవాలని తమరు వ్రాసేరు. నేను తీసుకున్న కాగితంలో ఎలావుంటే అలా చేస్తామన్నారు. ఇదిగో నా చేతిలోని కాగితంముక్కకు నిప్పంటించి కాల్చివేస్తున్నాను. ఇప్పుడు తమ చేతిలోని కాగితం విప్పండి. అందులో నేను దేశం వదలి వెళ్లాలని వుంటే, నా దగ్గరవున్న కాగితం మీద నాకు అర్ధరాజ్యము యిస్తామని వుండివుండాలి. ఆ ప్రకారం చెయ్యమని నా మనవి." మంత్రి యిలా అని కాగితంముక్క కాలిచివేసేసరికి గత్యంతరము లేక రాజు తన చేతిలో కాగితం చీటి విప్పి, సభ్యులకు చూపించి, మంత్రికి అర్థరాజ్యము యిచ్చాడు. ★